మహనీయుడు సినారె

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘాట్‌లో మహాకవికి ఘన నివాళి



సినారె ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, జూన్ 12: కవిగా, రచయితగా, పరిశోధకుడిగా, విద్యావేత్తగా, సినీ గీతాల రచయితగా తెలుగు కవితను మహోన్నత స్థాయిలో నిలిపిన మహనీయుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీ పేటలోని కవితా కర్పూర క్షేత్రంలో మహాకవి జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత సినారె వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ సినారె ఘాట్‌లో పూలమాలలు వేసి మహా కవికి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగు కవితను మహోన్నత స్థాయిలో నిలిపిన గొప్ప వ్యక్తి సినారె అని కొనియాడారు. ఆ మహనీయుడు మన ప్రాంతానికి చెందిన వారు కావడం మనకు చాలా గర్వకారణం అన్నారు. ప్రభుత్వపరంగా సినారె జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించేలా, ట్యాంక్‌బండ్‌పై వారి ప్రతిమ ఏర్పాటు చేసేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ కులపతి, ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల, ప్రముఖ కవి పత్తిపాక మోహన్, గోలి జీవన్, కోడం శేఖర్, జడల రమేశ్, దేవత ప్రభాకర్, విశ్వరాజు మహేశ్, నర్సయ్య, తాటిపాముల శ్రీనివాస్, మట్ట సంపత్‌కుమార్‌రెడ్డి, ఎడమల శ్రీధర్‌రెడ్డి, జీ దేవయ్య, ఎల్ల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

మోగిన బడిగంట

- పాఠశాలలు పునర్ ప్రారంభం
- విద్యార్థులతో కళకళ లాడిన బడులు

గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు బుధవారం పునర్ ప్రారంభమయ్యాయి. రెండు నెలలుగా సెలవులు ఉండడంతో ఇండ్లల్లో సంతోషంగా, సరదాగా గడిపిన చిన్నారులు బడుల ప్రారంభంతో పాఠశాలలకు వెళ్లారు. తల్లిదండ్రుల బుజ్జగింపులు, చిన్నారుల పాఠశాలల్లో సందడి నెలకొంది. పైచదువుల కోసం వచ్చిన కొందరు విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. తొలిరోజు జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. నూతన తరగతిలో అడ్మిషన్లు పొందిన కొత్త స్నేహితుల పరిచయాలు చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ విద్యార్థులు సరదాగా గడిపారు.

రాజన్న సిరిసిల్ల,(నమస్తే తెలంగాణ)/తెలంగాణ చౌక్/ఇల్లంతకుంట, జూన్ 12: సుదీర్ఘ విరామం తర్వాత బడి గంట మోగింది. తొలిరోజు బుధవారం పాఠశాలలు పునర్ ప్రారంభమైనప్పటికీ హాజరు శాతం తగ్గింది. జిల్లా వ్యాప్తంగా 492 పాఠశాలల్లో మొత్తం 41,680 విద్యార్థులకు 25,600 మంది హాజరయ్యారు. వందకు 61.4శాతం మాత్రమే విద్యార్థులు బడికి వచ్చారు. బడులు ప్రారంభానికి వారం రోజుల ముందు నుంచే ఉపాధ్యాయులంతా బడి బాట పట్టాలని ఊరూరా, వాడవాడలో తిరుగుతూ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. అయినప్పటికీ ప్రారంభరోజే విద్యార్థులు హాజరుకాలేక పోయారు.

నోబ్రేక్ ఫాస్ట్...

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులంతా ఎక్కువ శాతం పేద వారే. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సర్కారు బడుల్లో బ్రేక్‌ఫాస్ట్ అందించింది. ప్రభుత్వం మారడంతో పాఠశాలలు ప్రారంభమైన రోజు బ్రేక్ ఫాస్ట్ ఉంటుందని పిల్లలు బడికి చేరుకున్నారు. తీరా బ్రేక్ ఫాస్ట్ లేకపోవడంతో పస్తులున్నారు. అల్పాహారం వరంగల్ జిల్లా నుంచి జిల్లాకు రావాల్సి ఉండగా, బుధవారం రాలేదు. దీనిపై విద్యాశాఖ అధికారులను వివరణ కోరగా అందుకు తమకు స్పష్టమైన సమచారం లేదంటూ దాటవేశారు. మధ్యాహ్న భోజనం మాత్రం విద్యార్థులకు అందించారు.

తెలుగు పుస్తకాల పంపిణీ నిలిపివేత

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించిన విద్యాశాఖ అధికారులు తెలుగు పాఠ్యపుస్తకాల పంపిణీ నిలిపి వేశారు. పుస్తకం మొదటి పేజీలో గత కేసీఆర్ ప్రభుత్వ వివరాలు ఉండడమే కారణమని తెలిసింది. తెలుగు మినహా అన్ని పాఠ్యపుస్తకాలు తొలిరోజు 25,600 మందికి పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాంలు పంపిణీ చేశారు. నెహ్రూనగర్, రాజీవ్‌నగర్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పంపిణీ చేయగా, మిగిలిన పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు.

ఇల్లంతకుంట : ఓగులాపూర్ గ్రామంలో బడికి వస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సిరిసిల్ల గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులకు బడిబాటలో భాగంగా అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

కార్పొరేట్‌కు దీటుగా విద్యా బోధన

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

విలాసాగర్‌లో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం, ఎంపీపీ వేణుగోపాల్

బోయినపల్లి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన అందిస్తున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం బోయినపల్లి మండలం విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణీ చేసి, మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో జయశీల, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారికి చిరిగిన శేష వస్త్రం

- బాధ్యతా రహితంగా వ్యవహరించిన ఉద్యోగులు
- ఆలయ ఈవోను మందలించిన రాష్ట్ర అధికారి

వేములవాడ, జూన్ 12: రాజన్న దర్శనానికి వచ్చిన రాష్ట్రస్థాయి అధికారులకు ఆలయ సంప్రదాయం ప్రకారం అనాధిగా మర్యాదలు చేస్తున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారిని సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందిస్తుంటారు. ఇందులో భాగంగానే రాష్ట్రస్థాయి అధికారి ఇటీవల స్వామివారిని దర్శించుకున్నారు. తర్వాత స్వామి వారి సన్నిధిలో ఆలయ అధికారులు ఇచ్చిన శేష వస్త్రం చిరిగి ఉండడంతో సదరు అధికారి మనసునొచ్చుకున్నారు. కనీసం రాష్ట్రస్థాయి అధికారి అని కూడా చూడకుండా చిరిగిన వస్త్రం ఇవ్వడంతో కార్యనిర్వాహణ అధికారిని పిలిపించారు. జరిగిన ఘటనను వివరించి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరోసారి పొరపాటు జరుగకుండా చూస్తామని ఆలయ సిబ్బంది వేడుకున్నారు. తక్షణమే ఏఈవో స్థాయి అధికారి, పలువురు అర్చకులు ఆయనకు శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మొత్తం మీద ఈ వ్యవహారం ఆలయ ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

క్రీడలతో శక్తిసామర్థ్యాలు వెలికివస్తాయి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- పోలీస్ కార్యాలయంలో టెన్నిస్ కోర్టు ప్రారంభం

టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జూన్12: క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికితీస్తాయని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని నూతన పోలీస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి టెన్నిస్ కోర్టును ప్రారంభించి, మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారుల సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మానసికంగా దృఢంగా ఉండడానికి అత్యాధునిక వసతులతో కూడిన టెన్నిస్ కోర్టును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఐ మధూకర్, యాదగిరి, రమేశ్, సీఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

బెట్ సోర్సింగ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

బెటాలియన్‌లో ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

సిరిసిల్ల రూరల్, జూన్ 12: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బెట్ సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 23 ఉద్యోగాలకు 120 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలకు 13వ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ హాజరవ్వగా, వీరి సమక్షంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస రావు, ఏవో ప్రమీల ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల్లో ఎంపిక కానివారు నిరాశ చెందవద్దని, మళ్లీ అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- నెహ్రూనగర్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ

తెలంగాణ చౌక్ : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

తెలంగాణ చౌక్, జూన్ 12: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరుచుకొని సాధించేందుకు కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పాఠ్య పుస్తకాలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళతో కలిసి పంపిణీ చేసి, మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తూ ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఇక్కడ డీఈవో రమేశ్ కుమార్, ఎంఈవో దూస రఘుపతి, హెచ్ఎం భాగ్యరేఖ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావులున్నారు.

సిరిసిల్ల రూరల్, జూన్ 12: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను విద్యార్థులకు ఎంపీపీ పడిగెల మానస పంపిణీ చేశారు. మండేపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మాజీ సర్పంచ్ శివజ్యోతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,యూనిఫాం అందించారు.

ఎల్లారెడ్డిపేట, జూన్ 12: మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలోఎంపీపీ పిల్లి రేణుక చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలను సందర్శించి, వసతులను పరిశీలించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు పందిళ్ల నాగరాణి, ఎన్గందుల అనసూయ, ఎంపీడీవో సత్తయ్య, ప్రధానోపాధ్యాయుడు మనోహర్ తదితరులున్నారు.

వీర్నపల్లి, జూన్12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఎంపీపీ మాలోత్ భూలా పంపిణీ చేశారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మల్లారపు అరుణ్‌కుమార్, హెచ్ఎం తుమ్మ శ్రీను, బీఆర్ఎస్ నేత సంతోష్, ఉపాధ్యాయులున్నారు.

ఇల్లంతకుంట, జూన్ 12 : మండలంలోని రేపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను బుధవారం అందజేశామని ప్రధానోపాధ్యాయురాలు రేవతి దేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింగిరెడ్డి వీరారెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్, శ్రీదేవి, మాధవి, కృష్ణకుమారి, సుజాత, దీపారాణి, ఎస్ఎంసీ చైర్మన్ ఉన్నారు.

ముస్తాబాద్, జూన్ 12 : బడీడు పిల్లలను సర్కార్ స్కూళ్లల్లో చేర్పించాలని జడ్పీటీసీ గుండం నర్సయ్య విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మండలంలోని ఆవునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్‌ను విద్యార్థులకు హెచ్ఎం, ఉపాధ్యాయులతో కలిసి అందించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్, ఎంపీటీసీ లలిత, బత్తుల మంజుల, శారద, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం యాదగిరి, స్కూల్ చైర్మన్ పద్మ, విజయలక్ష్మి, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోనరావుపేట, జూన్ 12: మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలతోపాటు ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులు మంజులా దేవి అందజేశారు.

చందుర్తి, జూన్ 12: మండలంలోని నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమానికి ఎంపీపీ బైరగోని లావణ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మర్రిగడ్డ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఎంపీటీసీ దారం కావ్యశ్రీ పంపిణీ చేశారు. ఇక్కడ జడ్పీటీసీ నాగం కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బైరగోని రమేశ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు జితేందర్, అంజయ్యలున్నారు.

ముస్తాబాద్, జూన్ 12 : మండలంలోని ఆవునూర్‌లో బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల్లోనే చిన్నారులను చేర్పించాలని ర్యాలీ నిర్వహించి ఇంటిం టా ప్రచారం చేశారు. పాఠశాల హెచ్ఎం మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారి మృతిపై వివరణ

ఎల్లారెడ్డిపేట, జూన్ 12: మండల కేంద్రానికి చెందిన చిన్నారి అన్విశ్రీ టీకా వికటించి మృతి చెందిందని తల్లిదండ్రులు రాకేశ్-కైరుంబీ ఇటీవల కలెక్టర్, డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా డబ్ల్యూహెచ్‌వో అధికారి అతుల్ పీ నిగమా డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావుతో కలిసి వివరాలు వెల్లడించారు. అన్విశ్రీకి విరేచనాలు అయి న 48గంటల వరకు చికిత్స చేయించకపోవడంతో మృతి చెందిందని తెలిపారు. ఇటీవలే అన్విశ్రీకి పోస్టుమార్టం నిర్వహించినందున సదరు పూర్తిస్థాయి నివేదిక కూ డా త్వరలోనే వస్తుందని చెప్పారు. ఇక్కడ కమిటీ సభ్యులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రజిత, పిల్లల వైద్యుడు సురేశ్, మానసిక వైద్యుడు ప్రవీణ్‌కుమార్, జనరల్ ఫిజిషియన్ సల్మా నీనిషత్, ప్రోగ్రాం ఆఫీసర్ నయీమా, వైద్యాధికారి స్రవంతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట, జూన్ 12: మండలంలోని మంగళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఓరం శరత్ తల్లి రాజవ్వ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ సంతోష్, గెంటె శ్రీనివాస్, వినోద, సీతారామ్ మధు, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్, విజయ్ తదితరులున్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

కోనరావుపేట, జూన్ 12: మండలంలోని ధర్మారం గ్రామంలో ఎస్సీ బాలుర హాస్టల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. 3 నుంచి 10వ తరగతి వరకు హాస్టల్ వసతితోపాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం'

వేములవాడ రూరల్, జూన్ 12: కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండల మర్రిపల్లి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేసి మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారన్నారు. విద్య వైద్యాన్ని ప్రజలందరికీ అందించడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, డీఆర్డీవో శేషాద్రి, జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్, పాఠశాల ప్రత్యేకాధికారి శకుంతల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లత తదితరులున్నారు.

లక్షలు ఖర్చు పెట్టినా.. ప్రాణం దక్కపాయె

- పక్షవాతంతో మృతి చెందిన యువకుడు
- కోనరావుపేటలో ఘటన

దేవరాజు (ఫైల్)

కోనరావుపేట, జూన్ 12: నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువకుడికి ఖరీదైన వైద్యం అందక ప్రాణం పోయింది. ఆరు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి కాళ్లు చచ్చుబడిపోగా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో భూమి అమ్మి రూ.10 లక్షలు ఖర్చుపెట్టినా ప్రాణం దక్కలేదు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన దండు దేవరాజు (30) గల్ఫ్ వెళ్లి వచ్చాడు. ఈక్రమంలో అతడికి పక్షవాతం రాగా కుటుంబ సభ్యులు భూమిని అమ్మి రూ.10 లక్షల వరకు చికిత్స కోసం ఖర్చు చేశారు. ఎన్ని దవాఖానలు తిరిగినా వ్యాధి నయం కాకపోవడంతో పాటుగా కాళ్లు చచ్చుబడిపోయి మంచానికే పరిమితమయ్యాడు. ఈక్రమంలో కుటుంబ సభ్యులు రోజు అతడికి సపర్యలు చేస్తూ మనోవేదనకు గురయ్యారు. కాగా, దేవరాజు బుధవారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య లావణ్య, కూతుళ్లు రుషిక (5), పవిత్ర(2) ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా పోచమ్మకు బోనాలు

రుద్రంగి, జూన్ 12: మండల కేంద్రంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మకు బోనాలు సమర్పించారు. ఇండ్ల నుంచి మహిళలు బోనాలతో తరలివచ్చి పోచమ్మకు నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఇక్కడ సంఘ సభ్యులు, యువకులున్నారు.

సకాలంలో పెట్టుబడి సాయమందించాలి

ముస్తాబాద్, జూన్ 12 : వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు ప్రభుత్వం సకాలంలో పెట్టుబడి సాయం అందించాలని రైతు బంధు మాజీ మండలాధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఖరీఫ్ పంట సాగుకు సిద్ధం అయ్యారన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు సాగు పనులకు ముందే రైతు బంధు ఇచ్చేదని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెట్టుబడి సాయం అందించి రైతులకు చేయుతనివ్వాలని కోరారు.

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోండి

ముస్తాబాద్, జూన్ 12 : ఎస్సీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న ఉద్యోగావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని కల్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 13న నిర్వహించే మెగా జాబ్ మేళాలో దాదాపు 60కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంతృప్తి

- ఎంపీపీ పడిగెల మానస
- తంగళ్లపల్లి సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మానస

సిరిసిల్ల రూరల్, జూన్ 12: ఐదేళ్ల పదవీ కాలంలో అభివృద్ధి, సంక్షేమంలో భాగస్వామ్యమైనందుకు సంతృప్తిగా ఉన్నామని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస అన్నారు. బుధవారం తంగళ్లపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశం పాలకవర్గం చివరిది కావడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ, కేసీఆర్ సర్కార్‌లో పనిచేసినందుకు గర్వంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన తంగళ్లపల్లి మండల పరిషత్‌కు తొలి ఎంపీపీగా మాజీ మంత్రి కేటీఆర్ అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు, సమస్యలను అధికారులు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎజెండాలోని అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో జోగం రాజు, వైస్ఎంపీపీ జంగిటి అంతజయ్య, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, ఎంపీటీసీలు కోడి అంతయ్య, ములిగె దుర్గప్రసాద్, కర్కబోయిన కుంటయ్య, పుర్మాణి కనకలక్ష్మి, గుగ్గిల్ల లావణ్య, మీసాల కళ, బుస్స స్వప్న, సిలువేరి ప్రసూన, రేణుక, అధికారులు ఉన్నారు.

అధికారుల తీరుపై ఎంపీటీసీల ఫైర్

మండల సర్వసభ్య సమావేశంలో ఇరిగేషన్ ఏఈ, ఎంఈవో దూస రఘుపతిపై ఎంపీటీసీ రాము విరుచుకుపడ్డారు. చెరువు శిఖం భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని, రైతులను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి, ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగకపోవడంపై ఎంఈవో రఘుపతిని నిలదీశారు. చిన్నలింగాపూర్‌కు ఆర్టీస్సు బస్సు వేయడం లేదని, ఆర్టీసీ అధికారులపై ఎంపీటీసీ రాము ఫైర్ అయ్యారు. చెరువు శిఖం భూములు, కాలువల భూములను గుర్తించి, హద్దులు ఏర్పాటు చేయాలని ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్ డిమాండ్ చేశారు. షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన బాధితులకు సహాయం అందేలా చూడాలని ఎంపీటీసీ వెంకట్రావు సెస్ అధికారులను డిమాండ్ చేశారు.

ఇందిరమ్మకాలనీలో ఒకరి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్, జూన్ 12: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీ(టెక్స్‌టైల్‌పార్క్)లో వేముల కిషన్(42) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, కిషన్ కొద్ది రోజుల నుంచి టీబీ, షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. కిషన్ అనారోగ్యంతో ఉండగా, భార్య, కూతురు దూరంగా ఉంటున్నారు. ఒంటరితనం, అనారోగ్యంతో మనస్తాపానికి గురై బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కోడెమొక్కు చెల్లించుకున్న టీడీపీ నాయకులు

రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న టీడీపీ నాయకులు

వేములవాడ టౌన్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో వేములవాడ టీడీపీ నాయకులు బుధవారం రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఇక్కడ టీడీపీ వేములవాడ మండలాధ్యక్షుడు చింతలకోటి రామస్వామి గౌడ్, బొల్లారం దేవయ్య, ఈరెల్లి నర్సయ్య, ఎర్నాళ